నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




ర్యాలామడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యేఅభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

## ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా

12

- మోసగాళ్లను నమ్మితే నట్టేట మునుగుతం
- కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మొద్దు
- కాంగ్రెస్ వన్నీ దొంగ హామీలు, ఝూటా మాటలే
- అభివృద్ధిని ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- అప్రమత్తంగా ఉంటూ ఓటుతో బుద్ధి చెప్పాలి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

'కాంగ్రెస్ ఇచ్చేవన్నీ దొంగ హామీలే, చెప్పేవన్నీ ఝూటా మాటలే. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవు. ఆ పార్టీకి ఓటేస్తే ఆగం కావాల్సిందే' ..అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. శనివారం మెదక్ మండలంలోని ర్యాలమడుగు, పేరూరు, మాచవరం, మంబోజిపల్లి, హవేళీఘనపూర్, నాగాపూర్ బొగుడబైపతిపూర్, శాలీపేట్, బొగుడభూపతిపూర్ తండా, శాలీపేట్ చౌట్లపల్లి, ఔరంగబాద్ తండా గ్రామాల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబీమా, రైతు బంధు, ఉచిత కరెంటు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారో 3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. *- మెదక్ రూరల్, నవంబర్ 25*





వెల్దుర్తిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- అన్నివర్గాల అభివృద్ధికి పథకాలు అమలు
- కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి
- గ్రామగ్రామాన బ్రహ్మరథం పట్టిన మహిళలు, ప్రజలు
- డప్పుచప్పుళ్లు, పటాకులు కాల్చుతూ, నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం

11

బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. పోరాటాలు చేసి సాధించిన తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. శనివారం వెల్దుర్తితోపాటు మండలంలోని బండమీదిపల్లి, శంశిరెడ్డిపల్లి, హస్తాల్‌పూర్, నెల్లూర్, పెద్దాపూర్, చర్లపల్లి, ఎలుకపల్లి, మంగళపర్తి, మానేపల్లి గ్రామాల్లో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. *- వెల్దుర్తి, నవంబర్ 25*

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం
- దేశంలోనే తెలంగాణ సంక్షేమం నంబర్‌వన్
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీకృష్ణరెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా గ్రామగ్రామాన మద్దతు
- చేగుంట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం



2

చిన్నశివునూర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఫరూఖ్‌హుస్సేన్, పక్కన పృథ్వీకృష్ణారెడ్డి

# ధరణి తీసేస్తే లంచాల రాజ్యమే...

## పట్వారీ, దళారీ వ్యవస్థ తీసుకొస్తే రైతులు ఆగమే



తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను తీసేస్తే రైతుల బతుకులు అధోగతే. ఒకప్పుడు భూమి అమ్మాలన్నా, కొనాలన్నా, మ్యుటేషన్ చేయించాలన్నా వీఆర్వో నుంచి పైస్థాయి అధికారి వరకు ముడుపులు చెల్లించాల్సి వచ్చేది. పైరవీలు చేయాల్సి వచ్చేది. చేయి తడపనిదే పని కాకుండే. నెలల తరబడి తహసీల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. బీఆర్ఎస్ సర్కారు ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతుల తలరాతలు మార్చింది. భూక్రయ విక్రయాలు, మ్యుటేషన్ నిమిషాల్లోనే పూర్తవుతున్నది. ధరణిని తీసివేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతుండడంతో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. ధరణితో డబుల్ రిజిస్ట్రేషన్లకు ఆస్కారం లేదు. కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వద్దని రైతులు కరాఖండిగా తేల్చి చెబుతున్నారు.

*- మెదక్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)*

- భూమాత వస్తే మళ్లీ పైరవీలు, ముడుపులే..
- భూపంచాయితీలు మొదలైతయి..
- ధరణితోనే మేలంటున్న రైతులు

మధ్య పేజీల్లో..